# వాళ్ళ బ్రతుకులంతే

ఎస్. ఆర్. శేషుబాబు

ప్రకృతి ఎంతో అందంగా వుంది. అప్పుడప్పుడే ప్రకాశిస్తున్న సూర్యకిరణాలకు రోడ్డంతా అర్ధనగ్నంగా వుంది. బస్సుఆగింది. అక్కడి ప్రదేశమంతా చాలావింతగాను, క్రొత్తగాను వుంది బస్సు దిగాను. చల్లని గాలులు చక్కలిగింతలు పెడుతున్నాయి. బస్సు కదిలిపోయింది. కెనాల్ ప్రక్కగా నుండటంవల్ల చల్లగాలి, మనస్సుకెంతో వుల్లాసంగా వుంది. ఆప్రదేశం నాకు క్రొత్తేమీకాదు. పుట్టి పెరిగిందికూడా అక్కడనే. ఎటొచ్చీ సుమారు ఓ పదిసంవత్సరాల కాలంలో ఎనలేనిమార్పు నన్ను చకితుణ్ని చేసింది. ఇంకా రెండు ఫర్లాంగులు నడిస్తే మా వూరు వస్తుంది "సుస్వప్నపురం" చాలా హుందాగా అనిపించిందా పేరు. పది సంవత్సరాల తరవాత అకస్మాత్తుగా స్వగ్రామంలో అడుగుపెడుతున్నాను. కనీసం ఎవరైనా గుర్తిస్తారో లేదో నన్న అనుమానంతో వూళ్ళోకి ప్రవేశించాను.

మొట్టమొదటిసారిగా ఎదురైంది రామయ్య తాత. చాలా మంచి వ్యక్తి, పాపం వొణుకుడు జబ్బు కొన్నేళ్ళనుండి అతన్ని వేధిస్తోంది. ఇంటిముందు అరుగుమీద కూర్చొనివున్నాడు. ఆయన నన్ను గుర్తుపట్టలేదు. అవును ఆనాటి రాజును కాదుగా నేనే! అరుగుమీద కూర్చొని "ఏం రామయ్య తాతా, బాగున్నావా, నేను పట్నం నుంచి వస్తున్నా, రాజుని" అని పరిచయం చేసుకున్నాను. నామాటలన్నీ విని "ఓరి నీ తస్సాదియ్యా, ఎంత వాడివయ్యావురా" అంటూ, నా వొళ్ళంతా తడిమి చూశాడు. "వస్తాను తాతా" అంటూ బయలుదేరి పది గజాలు నడిచానో లేదో నా వెనుక సోకాలుపెట్టి ఏడ్వడం వినిపించి వెనక్కితిరిగి చూశాను. ఐదు నిమిషాలక్రితం నాతోమాట్లాడి-క్షేమసమాచారాలడిగిన తాత మరణించడం నామనసు మూగగా మూల్గింది. హృదయం స్పందించింది.

అక్కడనుండి ఇంటి కెళ్ళేసరికి సుమారు పదిగంటలైంది. అమ్మా, నాన్న ఎంతగానో ఆశ్చర్యపోయారు. అది పల్లెటూరు కావటంవల్ల నేనొచ్చాననే సరికి ప్రతివాళ్ళూ వింతగా నన్ను చూడటం నాకొంచెం ఇబ్బందిగానే వుంది. స్నానం ముగించి, భోజనం చేసేసరికల్లా నాదగ్గరప్పుడు ట్యూషన్లు చదువుకున్న వాళ్ళంతా వచ్చారు. సురేష్, రాము, రంగన్న, పి[illegible] లక్ష్మి, సుబ్బాయమ్మ, ఉమ, పెళ్ళిళ్ళు చేసుకొని పిల్లల్నికంటున్నారని విన్న నేను నమ్మలేకపోయాను. పదిసంవత్సరాలక్రితం నాదగ్గర ట్యూషన్స్‌కోసం వచ్చినవాళ్ళు ఈరోజు జీవితానుభవాల్ని చెప్తుంటే వింటూ శిలాప్రతిమలా వుండిపోయాను.

అవి నేను పి. యు. సి చదివే రోజులు. అంటే మావూళ్ళో అంతవరకు చదివింది నాలుగు తరాల నుండి నేనొక్కడినేనని పెద్దలను కోవటం నేనుచాలాసార్లువిన్నాను మాది చాలా పేదకుటుంబం. నా చదువులకయ్యే ఖర్చుకోసం నేనే మావూళ్ళో ట్యూషన్స్ చెప్తుండేవాడిని అవి మానేస్తే నా చదువు సాగడం కష్టం. అందుకని ఎవరికీ తెలియకుండా, పట్నంలో వుంటున్న మిత్రుని దగ్గరకెళ్ళివాడి పలుకుబడితో చిన్నపార్ట్ టైమ్‌జాబ్ సంపాదించి అక్కడే చదువుకోనటం ప్రారంభించాను. అలా రెండు సంవత్సరాలు కష్టపడి బి. ఎ. ప్యాసయ్యాను. అదృష్టంవల్ల రాజమండ్రిలోనే కలెక్టరాఫీసులోనే వుద్యోగం దొరికింది. అలా మధ్యలోనే వదిలి వెళ్ళి నేను ఈరోజు వీళ్ళ ప్రయోజకత్వం చూసి ఆనందించకుండా వుండలేక పోయాను. చాలాసేపు అందరం కదిలి హాయిగాకబుర్లాడుతూ కూర్చున్నాం. వీళ్ళందరి మధ్యా నన్ను నేను మరచిపోయాను, హృదయం ఆనందానుభూతితో నిండి పోయింది.

[తరువాయి 16వ పుటలో]

[9వ పుట నుండి]

సాయంత్రమైనది. అప్పుడుగానీ తెలియలేదు, ఇంకా వూళ్ళో కరంటు లేదని. చుట్టుప్రక్కల ఎక్కడ చూసిన కరంటులేని గ్రామం ఒక్క "సుస్వప్నపురం" మాత్రమే కనిపిస్తుంది. పంచాయతీవారి పుణ్యమా అని, అప్పటికీ, ఇప్పటికీ వూరు మాత్రం ఏం మారినట్లు లేదు. మరినాలాంటి వాళ్ళు బోల్చుకోవటం కష్టమని కాబోలు వూరు బాగోగుల వొదిలేశారు. అందరం కలిసి ప్రయత్నం చేస్తే వూరుబాగుపడివుండేది. బజారుకో పార్టీ, మనిషికో తత్వం వుంది. పంతాలు, పట్టింపులతోనే సరిపోయిందిగాని వూరిబాగోగుల ఆలోచించే, నాధుడే కనిపించలేదు

ఎలాగైనాసరే వూరిని బాగు చేయాలి. ప్రజలనందరిని ఒకటి చేయాలి. అందరి మనస్సుల్లోవున్న సంకుచిత భావాల్ని రూపుమాపాలి. ప్రతివారిలోనూ చైతన్యం తెప్పించాలి. చదుకున్న నాలాటివారైనా కనీసం శ్రమపడితే వూరు బాగుపడవచ్చు. వూళ్ళో అందర్నీ కలిసి నా ఆలోచనను వివరించాను. విన్నవాళ్ళు విన్నారు. పంచాయతీ ఎలక్షన్లు వస్తున్నాయి. సమర్ధవంతమైన వారిని చూసి ఎలక్షన్లో నిలబెట్టాలని ఆలోచించి చివరికి, గ్రామోద్ధారసంఘం తరపున వెంకటేశ్వరరావుని నిలబెట్టాం. ప్రతికూలంగా శరభయ్యగారు పోటీచేస్తున్నారు. అయినా ఫరవాలేదనిచెప్పి వెంకటేశ్వరరావుకి వోటువేసి గెలిపించమని ప్రజల్లో ఎకువగా ప్రచారం చేయించాము. ఇంటింటికెళ్ళి పరిస్థితులను వివరించి చెప్పాము. ప్రచారంముమ్మరంగాజరిగింది రేపే ఎలక్షన్లు, ప్రశాంతంగా జరగాలని ప్రజల్లో ప్రచారం ఎక్కువగా చేయించాను.

ఎలక్షన్లు ప్రారంభమైనాయి. గ్రామమంతా ఆనందోత్సాహాలతో కోలాహలంగా వుంది. వోట్లు లెక్కించినప్పుడు లెక్కింపు దగ్గర వున్నాను. వెంకటేశ్వరరావు రెండింతల మెజార్టీతో గెలిచాడు. ఆ సంతోషవార్త చెప్పాలని బయటికొచ్చాను.బయటకోలాహలంగా వుంది. వెంకటేశ్వరరావుని చంపారెవరోనన్న వార్తవిని ఆశ్చర్యపోయాను. శరభయ్య మనుషులు వెంకటేశ్వరరావుని చంపినట్లు ప్రజలు చెప్పుకుంటున్నారు. అంతకంటే ఇంకేవిధమైన ఆలోచన్లు ఏ పెద్దమనిషి చేయకపోవటం, కనీసం విచారిస్తున్నట్లయినా కనిపించని ఆ మానవాకృత రాక్షసుల్ని ఒక్క క్షణంకూడ చూడలేకపోయాను.

రెండో రోజు సాయంకాలం వూరినుండి బయలుదేరి కాలువగట్టుకి వెళ్ళికూర్చున్నాను. అక్కడ రంగయ్యమామ కనిపించాడు. "ఏం మామ–" అనిపలకరించాను. "చూడు రాజూ, ఎందుకొచ్చిన తలనొప్పిగానీ, పట్నంవెళ్ళి నీపనేదో నీవు చూసుకో, ఈవూరు బాగుపడదు. దీనికేదో దయ్యంపట్టింది. చూడు, రాజూ, ఈ వూళ్ళో ఎనిమిదిమంది పెద్దమనుష్యుల పార్టీలున్నాయి. వాళ్ళందరి ప్రోద్భలం వల్లనే ఈ రోజు శరభయ్య, వెంకటేశ్వరరావుని చంపగలిగాడు. అంతేగాదు బాబూ, క్రితం ఎలక్షన్లో కూడ శరభయ్య వెంకటేశ్వరరావు అన్నగారితో పోటీపడిఓడి పోయాడు. ఆయన రోజులుతీరిమధ్యలోనే పోయాడు. లే బాబు, ఏమైనా వాళ్ళ కుటుంబానికి తీరని నష్టమే ఇది.

చివరిముక్కగా చెపుతున్నా, అంతా కలగామర్చిపోయి సుఖంగా నీవృత్తేదే నీవు చూసుకో. ఈ వూళ్ళోకి మరెప్పుడూరాకు వీళ్ళ బ్రతుకులంతే బాబు–" అంటున్న రామయ్యమామ నిజంగా నాకు పట్టిన దయ్యాన్నివదలిగొట్టి నన్ను కాపాడాడు. అందుకే వెంటనే ఇంటికెళ్ళి అమ్మానాన్నలతోసహా రాజమండ్రి బయలుదేరివెళ్ళాను. *


ధాతుపుష్టి

కల్గించి, శీఘ్రస్కలనం, మూత్రంలోను, నిద్రలోను వీర్యంపోవుటఆపి మంచి ఆనందం కలిగించుటకు మకరధ్వజం కలిసినమాత్రలు —పాలతో సేవించే రాజౌషధము పథ్యంలేదు

10 రోజులకు రూ. 12లు

పైకం పంపాలి.

డాక్టర్ రత్న & సన్స్

(ESTD 1904)

మలకపేట బిల్డింగ్సు,

అజంపూరా మార్కెట్ వద్ద,

హైదరాబాద్-36 ఆంధ్రప్రదేశ్.